# ప్రయాణకష్టం

శ్రీ పేరాబత్తిని ఈశ్వరరావు

రైలు సరిగ్గా ఆక్కడ ముందే సత్యన్నారాయణ రైలు దిగి, గబగబా ఆడాళ్ల పెట్టె దగ్గరకు పరుగెత్తుకొంటూ వెళ్ళాడు; జయమ్మను, పిల్లాడ్ని దించుకోడానికి. రైలు ప్రయాణం అంటేనే సత్యన్నారాయణకు మాచెడ్డ భయం.

సత్యన్నారాయణ దిగిన స్టేషను 'రోడ్ సైడ్ స్టేషన్' అవడంమూలాన ఓ నిమిషం కంటే యెక్కువసేపు రైలు అక్కడ ఆగదు. అంచేత సత్యం అరగంట ముందు నుంచీ ఆలోచించుకొంటూ వచ్చాడు; తన భార్యను, పిల్లాడ్ని; ఆ సామానంతటినీ దింపుకోడానికి ఆ నియమితకాలం కొస్తా సరిపోతుందా! అని. అదైనా, ఏదో స్వల్పం లో—ఓ పెట్టె, బెడ్డింగు ఐతే అలాగ్గా దించేసికోవచ్చు. జయమ్మ పారెంతా అప్పుడే తెచ్చుకోవడంమూలాన మొత్తం ప్యాకేజీలు యిరవైనాలుక్కి తక్కువగా లేదు.

అంచేతే సత్యం అంతదబ్బున దిగి ఆడాళ్ళ పెట్టెదగ్గరకు వెళ్లాడు.

ఎక్కేవాళ్లు యెక్కరాయె; దిగేవాళ్లు దిగనీయరాయె. అందులో ఆడవాళ్లు. అంచేత వూపిరాడనంత పనైంది, సత్యానికి.

అబ్బాయిని దింపుకోవడం, మూడు సామాన్లు క్రిందకు దించడం జరిగాయి. ఆవకాయ పచ్చడి జాడీలు అసలు బల్లక్రింద నుంచి యివతలకు లాగనైనా లాగలేదు. నేతిచెంబు కనుపించలేదని వెదుక్కొం టుంది, జయ.

సత్యానికి చెమటలు పట్టాయి. అరగంట నుంచి ముందుగా ఆలోచించుకొన్నా, ఆకొస్త టైంలో తాను చేయగల్గింది— మూడు సామాన్లు, శశిని దించుకోవడం. మిగిలిన సామానంతా యింకెప్పుడు దింపుకొంటాడు?

సత్యం ఏమంత మొరటుపనులు చేసినవాడు కూడా కాదు. అసలే 'అరిపేద' శరీరం...ఆమధ్యన టైఫాయిడ్ జ్వరం పడ్డంవలన బక్కగా 'వక్కినరం'లా తయారయ్యాడు. అసలు చిన్న ట్రంకు దించుకొనేప్పుడే తన చేయి బెణికినంత పనైందాయె.

"ఏవిటి జయా! అలా తచ్చట్లాడుతున్నావ్? త్వరగా సామానందియ్య కూడదా" అన్నాడు, కటువుగా.

సత్యానికి అంత కోపం రావడానిక్కారణం జయాకు తెలుసు. ఐతే, జయా ఏంచేస్తుంది? తను, లోపలేవీ ఆడుకోవడం లేదే. సామానంతా వెదుక్కొంటూ వక్కొక్కటే గుమ్మం దగ్గరకు లాక్కొస్తుంది గాని నుంచొని 'సుతరా' లేవైనా చూస్తోంది గనుకనా! అలాంటప్పుడు మరి, తన్నెందుకు కసురుకోవడం? అయినా ఏం చేస్తుంది? కనీసం తన కోపతాపాల్ని ఓ క్షణంసేపు అభినయం చేస్తానికైనా అక్కడ టైం లేకపోవడంవలన "పెద్దపెట్టె అడుగునుంచి, యెంత గట్టిగా లాగినా రావడం లేదండీ" అని జాలిగా చెప్పింది – ముఖం చెమట తుడుచుకొంటూ, ముఖాన్న బడ్డ ముంగురులను పైకి నెట్టుకొంటూ.

రైలు పెద్దపెట్టున కూసేసరికి, సత్యం గుండెలు మోకాళ్ళవరకూ జారినంత పనైంది. హృదయస్పందన ఆగిందా; అని, అనిపించింది కూడా. యిహ, ఆ రైలు కొస్తా కదలితే ఏం గాను. తన జయా ఎలా...మరి తన సామాను...!

"త్వరగా అందియ్యి,జయా!"అన్నాడు సత్యం, పచ్చడిజాడీ నందుకొంటూ. ఎంత జాగ్రత్తగా దిసినా ఆ పచ్చడివూట కొస్తా వక్టుమీద, మీద పడింది కూడాను. ఆ మరకలు చూచుకొంటానికి, చింతించడానికి, నిందించడానికీ...టైం లేకపోవడంమూలాన, అసలు ఆ మరకలే చూచుకోలేదు, సరిగ్గా. ఆ కంపార్టుమెంటులోనికి యెక్కాడు,రెండవ పచ్చడిజాడీ తీసికొంటానికి.

ఇంతలో గార్డు విజిల్ 'ఫర్' మని వినిపించింది.

"ఆఁ! బండి కదలిపోతుంది, జయా, త్వరగా దిగు" అని, గాబరాగా, అమాయకంగా అరచాడు, సత్యం; పచ్చడి జాడీని లాగుతూ.

"నే దిగిపోతే సామానెలాగండీ"

"త్వరగారా! జయా..." అన్నాడు, జయామీద వున్న అభిమానంకొద్దీ.

ప్లాట్‌ఫారంమీద కుర్రాడు వాళ్ళ నాన్న, అమ్మ కంగారు చూచి 'అమ్మ' అంటూ బావురుమన్నాడు.

"అయ్యో! కుర్రాడు బండిదగ్గరకు వచ్చేస్తున్నాడు" అన్నదో మహాతల్లి, బండి లోంచి.

"అరే! బండికింది పడిపోగలడు, పిల్లాడు. అలా వదిలేశా రేవమ్మ" అని సాగదీసుకొంటుంది, యింకో ముసలి ముత్తయిదువు

"అమ్మోయ్! కుర్రాడు—" జయా అరుపు.

ఇవతలకు నెమ్మదిగా లాగుతున్న పచ్చడి జాడీని సత్యం ఆ అరుపు విని, ఆపాశంగా వదలేశి, వెనక్కి తిరిగి చూశాడు, కంగారుగా. అవతలదూరంగా నుంచొన్న ఆ కుర్రవెధవ ఏడ్చుకొంటూ రైలుదగ్గరకు వస్తున్నాడు—అదీ గొడవ.

"అరే! శశీ!" అంటూ గబుక్కున యెత్తుకొన్నాడు సత్యం. ఎత్తుకొని నుంచొంటే ఎలా? అప్పటికి దించిన సామానులు నాలుగుపోను యింకా దించవలసిన బరువుసామాన్లు యిరవై అలాగే వున్నయ్. అవి ఏ లాల్ కన్నయ్యగాడు దించుతాడు? జయా ఆ సామానుతో అలా కుస్తీలు పడ్తుంటే తాను పిల్లాడ్ని ఎత్తుకొని 'సుతారాలు' చూస్తుంటే పనెలాఔతుంది. పోనీ, ఆ ప్లాట్‌ఫారంమీదే మళ్ళా వదలిపెడ్దాం అంటే; ఆ నడక నేర్చిన వెధవ వూరుకొంటాడా!

"పోనీ, ఎవరినైనా ఓ కూలీని పిలిపించకూడదా" అన్నది జయా.

ప్లిడరీ పరీక్షు ప్యాసైన సత్యన్నారాయణ యీ విలువైన మాటల్లోగల యెత్తిపొడుపు భావాన్ని తేలిగ్గా వూహించుకోగల్గాడు. ఐతే నిజానికి జయా, ఆ మాటలను సత్యాన్ని ఆక్షేపించాలని అన్నది గాదు. ఏదో సాధారణ ధోరణిలో ఎవరినన్నా కూలీని పిలిపించమంది. ఆ స్టేషన్‌లో కూలీలెవ్వరూ వుండరని ఆమె కేంతెల్సు.

జయా ఆవూరు రావడం అదే మొదటిసారాయె. తాను యీపాటి సామాను దించలేని అసమర్థుడననీ, ఒక పెళ్ళాన్నీ పిల్లాడ్నీ రైలు దింపుకోలేని చవటనీ... అనేక భావాలతో కూడుకొన్న మాటలాగా 'ఆ మాటలు' సత్యంవూహించుకొన్నాడు.

అసలు రైలు యెక్కడమే చాల కంగారుగా జరిగింది. బండియెక్క లేమనుకొన్నారు కూడా.

అత్తగారి అప్పగింతలతో, మరదళ్ళ సరసాలతో, యిచ్చే పసుపుకుంకుమలతో, బావమరుదులు బాబుకిచ్చే బహుమానాలతో, చివరకు రత్తయ్య యెడ్లబండి వలన, ఎంతో ముందుగా వద్దామనుకున్నవాళ్లు, ఎనిమిది నిముషాలు టైం వుందనగా స్టేషను చేరారు.

టిక్కెట్ల క్యూసిస్టం దగ్గర కూనీలు చూచేసరికి సత్యానికి మరింత భయంకల్గింది. తాను టిక్కెట్లు ఎలా తీగలనా, అని. సరే! తీరా కష్టపడి, తంటాలుపడి ఎలాగైతేనేం టిక్కెట్లు తెస్తే, టిక్కెట్టుమీద అతనికి కనుపించిన ధర ఎనిమిది రూపాయల తొమ్మిది అణాలైతే – తనకు తిరిగియిచ్చిన చేడ ప్రకారం లెక్కచూచుకునేసరికి ఒక్కొక్క టిక్కెట్టు తొమ్మిది రూపాయల పదిహేను అణాలుగా సరిపోవాలి. ఆ టిక్కెట్లమాష్టరు టోకరాయేనని గ్రహించాడు సత్యం. ఐతే సత్యానికి యీ విషయంలో కొట్లాడ్డానికి టైంలేదు. రైలు ప్లాట్ ఫారంమీదకు వచ్చేసింది. యిరవైనాలుగు సామాన్లకూ యింకా కూలివాణ్ని మాట్లాడనేలేదు.

కంగారులో కూలివాళ్ళను పిలిచి సామాను యెక్కించమంటే, మర్యాదగా సామానంతా ఎక్కించి, తీరా మూడు రూపాయలు యిస్తే "యిదేవిటి బాబూ" అన్నారు ఏకకంఠంగా, యిచ్చిన రూపాయలను తిరిగి యిచ్చేస్తూ.

"ఐతే మీ వుద్దేశ్యం ఆరు రూపాయలు యివ్వమంటారా" అన్నాడు సత్యం.

"అలా మేం అనాలా బాబూ, మీరు ఏకో కొంచెం కనికారం చూపించాలిగాని."

గార్డు విజిల్ వేశాడు. ఆ కూలీలు మూడురూపాయలు తీసికోవడం లేదు.

ఏది ఎలావున్నా, లోపల్నుంచివచ్చిన జయా మాటలు సత్యం హృదయానికి బల్లెపోట్లులాగా గ్రుచ్చుకొన్నయ్. "ఏదో సరిపెట్టి పంపిద్దురూ!" అని. ఐతే తను సరిపెట్టడం లేదనా? తను డబ్బు యిచ్చే విషయంలో "పిసినారి" అనా? జయా ఉద్దేశ్యం – జయా మాటల్లో అలాంటి అర్థం వ్యంగ్యంగా గోచరిస్తుంది. తన భార్య అలా అన్నదని సత్యం మనసు చిన్నబుచ్చుకొన్నాడు. ఐతే వచ్చిన చిక్కేవిటంటే సత్యం తనకోపం ప్రదర్శించడానికి, మారు జవాబు యివ్వడానికి...ఏదీ చేయడానికి టైంలేదు. పోనీ యిదే విషయాన్ని అలా మనస్సులో అట్టే పెట్టుకొని యింటికెళ్లాక సాంతంగా తగువులాడదాం అనుకుంటే, అది అంతగా కొట్లాడవలసిన విషయం ఐనా కాదు. పోనీ, కనీసం 'రిపార్టీ' ఐనా యివ్వడానికి సత్యానికి స్కోప్ లేకపోయింది. సత్యంమాత్రంలోలోన చాలా బాధపడ్డాడు; 'తను కూలిడబ్బులు యివ్వడానికి అంత రాద్ధాంతం చేస్తున్నానా' అని.

ఐదు రూపాయిలనోటు వాళ్ళ చేతిలో పెట్టి 'రూపాయి యివ్వండి' అన్నాడు, సత్యం.

"యింకా రూపా ఏవిటి బాబూ, రూపాయి మాదగ్గర లేందే"

బండి కదలబోయింది. కదిలిందికూడాను. ఐతే సత్యం ఏం చేస్తాడు. "ఏయ్, మీకో



ఫేస్ పౌడర్లు, వాసన తలనూనెలు భారీ ఎత్తున వుత్పత్తి చేసే ఒక పెద్ద ఫ్యాక్టరీ యజమానులు వెనుక ఒకసారి ఒక పోటీ పెట్టారు. తాము తయారుచేసే ఫలాని ఫేస్ పౌడర్ ప్రత్యేకతని ఒక్కముక్కలో చాటి చెప్పే విధంగా ఏవైనా మంచి మాటలు కూర్చి పెట్టినవారికి పెద్ద మొత్తం బహుమాన మిస్తామనీ పత్రిక లన్నిటిలోనూ ప్రకటనలు వేశారు.

దేశం నలుమూలల నుంచి ఎందరెందరో రకరకాలైన మకుటాలు వ్రాసి పోటీకి పంపారు. అందులో ఒక్కటి మాత్రం చాలా చమత్కారంగా వుంది. ఆ మకుటం యిది;—

'మా!... ఫేస్ పౌడర్' వాడకపోతే పోయారు కానీ, కనీసం మా'...వాసన తలనూనె' నైనా వుపయోగించండి."

# ప్రయోజకత్వం

చెప్పేది. రూపాయి యివ్వండయ్యా" అన్నాడు సత్యం, కొంచెం గట్టిగా.

కూలివాళ్లు సత్యం 'బలుసు' చులాగ్గా కనుక్కోగల్గారు. యీ రూపాయి యివ్వకపోయినా సత్యం, చేసేదిలేక బండెక్కుతాడని వాళ్ళ వుద్దేశ్యం. వెధవలు అలాగే చేశారు కూడాను.

రూపాయి మాట అటుంచి జయాకు వాళ్ళాయన బండెక్కలేదన్న కంగారు మరింత యెక్కువైంది. కిటికీలోంచి తొంగి చూస్తూ "పోతేపోయింది వెధవ రూపాయి. త్వరగా బండి ఎక్కండీ" అని అరచింది. యీ మాటలు సత్యం నవనాడులూ క్రుంగదీశాయ్. ఛా! తను రూపాయికోసం కక్కుర్తిపడి కూలివాళ్ళతో కొట్లాడుచున్నట్లు జయా వుద్దేశ్యమా? ఐతే జయా వుద్దేశ్యంలో తానంత 'పిసినిగొట్టు' అనా? తీరిగ్గా ఆలోచించుదాం అంటే సత్యానికి టైం లేదాయె. బండి కదలిపోవడంవలన గబగబా వెళ్లి ఓ కంపార్టుమెంటు కడ్డీ పుచ్చుకొన్నాడు. వెధవలు, సత్యాన్ని చూసి వాళ్ళందరూ నవ్వుకొన్నారు కూడాను, ఐదు రూపాయల నోటు చూపిస్తూ.

వాళ్ళను చూస్తున్న సత్యం, ఏమీ చేయలేక, కోపాన్నంతా దిగమింగుకొంటూ కంపార్టుమెంటులోకి వెళ్లాడు.

సత్యన్నారాయణ నలుగురిముందూ తాను గొప్పవాడుగా నటించా లనుకొంటాడు. నలుగురూ అతణ్ణి గొప్పవాడనాలని అతని వాంఛ. ఐతే సత్యం తాను యెంత గొప్పవాడని ఋజువుచేయా లనుకొంటాడో, అంత త్వరగా ఫూల్ అవుతూ వుంటాడు కూడాను—ఒక్కొక్కసారి తనకు తెలిసి, ఒక్కొక్కసారి తనకు తెలియకుండాను.

ఇదే విషయాన్ని సత్యం యిప్పుడు తన భార్యముందు ఋజువు చేసుకొన్నాడు.

* * *

ఇప్పుడు సత్యం పరిస్థితి మరింత క్లిష్టంగా తయారైంది. ఒకప్రక్క ఏడుస్తూ కుర్రాడు చంక దిగనంటున్నాడు. రెండవ ప్రక్క యింకా యిరవై సామాన్లు దించాలాయె. 'ఏడిస్తే ఏడ్చా'డని కుర్రవాణ్ణి ప్లాట్ ఫారంమీద వదల్తుంటే వ్యరేజీ చక్రాల క్రిందకు వచ్చేస్తున్నాడాయె. అలాంటప్పుడు సత్యం ఐనా ఏం చేయగలడు.

గార్డు మళ్ళా విజిల్ వేశాడు.

"త్వరగా దించుకోండెల్లా; బండి కదలిపోతుంది" అని సలహా యిచ్చింది, ఓ పిప్పళ్ళ బస్తాలా కూర్చొన్న యిల్లాలు, సాగదీసుకొంటూ.

సత్యానికి ఆ మాటలు వినేసరికి అరికాలు మంట నెత్తికెక్కింది. నెత్తికెక్కినా సరే, మంటగలిసినా సరే, ఎవరికేం చేస్తాడు. సత్యం పేదవాడు గాకపోయినా 'పేదవాని కోపం' గా పరిణమించింది, సత్యం కోపం.

చేయగల్గింది ఏమీ లేక పోయినా కంగారుమాత్రం కావల్సినంత పడ్తున్న సత్యాన్ని చూస్తున్న జయాకు జాలి బదులు కొంచెం కోపం వచ్చింది, యీ సారి. ఏవిటి! వూరికే అలా కంగారుపడ్తాడే గాని, ముందు జరుగవలసిన విషయం చూడడని. జయా తన శాయశక్తులా పైనుంచి సామాను దించడం, సామాను యివతలకు లాగడం, అలా లాగేటప్పుడు మధ్యన కూర్చొన్న వాళ్ళ కాళ్ళకు దెబ్బలు తగుల్తుంటే సర్ది చెప్పటం, క్షమించమని వేడుకోవడం... యిలాంటివన్నీ... తాను చేయవలసినవన్నీ చేస్తూనే వుందాయె.

"అలా చూస్తారేవండీ! బండి కదలిపోతుంటేను...ఆ గార్డుకైనా, ఆ మాష్టరుకైనా వెళ్లి చెప్ప గూడదూ, కాస్సేపు బండి ఆపమని" అని అందిజయా, విసుగ్గా, కటువుగా – ముఖం చిట్లించుకొని.

నిజమే, యింతవరకూ యీ సంగతి సత్యానికి తట్టనేలేదు. ఐతే తనకు తట్టకపోయినమాట అటుంచి తనకు సలహా చెప్పినందుకు కోపంవచ్చింది; సత్యానికి – చేతగానివానికి చెబితే కోపం, అన్నట్లుగా.

సత్యం యింతవరకూ ఎప్పుడూ రైల్వే మాష్టరుతోగాని గార్డుతోగాని అలామాట్లాడ్లేదు. ఎవరైనా అలా వాళ్ళని బండినిలపమనిఅడగ్గా వినలేదు కూడాను. అంచేత సత్యానికి పెద్ద సందేహం వచ్చింది. అలా చెప్తే రైలును యింకోనిమిషంపాటు ఆపుతారా! అని...వెంటనే అనుకొన్నాడు. యిది ఏమైనా రత్తయ్య ఎడ్లబండి గనుకనా, అవసరమైనచోటల్లా ఓ అరగంటసేపు నిలవబెట్టడానికి, అలా నిలబెట్టమని అడిగితే తన అమాయకత్వానికి వాళ్ళు నవ్వుతారేమో, అనుకొన్నాడు. అయినా ఆ పరిస్థితుల్లో యిహ అడక్క తప్పదాయె. అడిగినా తన నోటిముత్యాలు ఏవైనా రాలిపోతాయా .. అనుకొన్నాడు. అంచేత గబగబా సత్యం గార్డు దగ్గరకు పరుగెత్తుకెళ్ళి "ఓ నిమిషంసేపు చేయండి, సామాన దించుకోవాలి" అని అనేశాడు. బిక్కుబిక్కు మంటూనే.

"యిందాకట్నుంచీ ఏంచేస్తున్నారు. అన్నాడు, గార్డు.

"*Thanks*' అంటూ ఆడోళ్ళపెట్టిదరకు పరుగెత్తాడు, సత్యం.

రైలు 'కూ' మంది. గార్డు ఎర్రజెండా చూపిస్తున్నాడు. అంచేత సత్యానికి ధైర్యంవచ్చింది. ధైర్యంతో పాటు కొంచెం బలంకూడావచ్చింది. తనసామాన దించుకొనేవరకూ రైలు ఆగివుంటదన్న నమ్మకం గల్గింది, సత్యానికి.

"త్వరగా అందియ్య, జయా ! గార్డుతో చెప్పాను, ఆపాడు" అన్నాడు సత్యం, సగర్వంగా, తాను చేసొచ్చిన పనికిగాను.

ప్రక్కన ప్లాట్ ఫారంమీద నిలచొన్న యిద్దరు మనుషుల్ని పిలచి "త్వరగా ఆసామాను దించండిరా" అని చెప్పాడు ఆ స్టేషనుమాష్టరు, వెంటనే వాళ్ళు రావడం మూలాన రెండునిమిషాల్లో సామానంతా దిగిపోయింది.

గార్డు పచ్చజండా చూపాడు. బండి కదలింది.

"ఇష్ ! అబ్బా. అన్నాడు." సత్యం. పెద్ద నిట్టూర్పు విడుస్తూ. అక్కడికే సత్యం కాళ్ళు, చేతులు వణుకుచునే వున్నయ్. ఇంకా గాభరా పూర్తిగా తగ్గలేదు. షర్టు, పంట్లాం అంతా తడిసిపోయింది. ముందంతా పచ్చడి మరకలు, ముఖమంతా కందిపోయింది. తలంతా చెదరిపోయింది, పెట్టెలు గీచుకుపోవడం వల్ల చేతుల మీద గీతలుకూడా పడ్డయ్. జయాకు చీర...అంతా నలిగిపోయింది. కూడాను పైనుంచి పెట్టెలు ఛాతీ మీదకు దించుకొందేమో ! ఛాతీ అంతా పెట్టెల క్రొత్తరంగు, దుమ్ము అంటుకొంది. జాకెట్టు చిరిగిందికూడాను. పాపం వగురుస్తూ, పమిటితో ముఖంతుడుచుకొంటూ, నుదుటికి కట్టిన బొప్పె చూచుకొంటూంది.

"సామానులన్నీ సరిగ్గా వున్నయ్యా' అన్నాడు సత్యం, అప్పటికే సత్యాన్ని చూస్తుంటే జయా వళ్ళుమండుకుపోతుండడంవల్ల "ఏమో ! చూచుకోండి ! నే లెక్క పెట్టానా" అని జవాబు యిచ్చింది, కటువుగా; శశిబాబును చంక నెత్తుకొంటూ.

జయాకు తనమీద కోపంగా వుందని సత్యం గమనించాడు. జయామీద సత్యానికూడా చాలా కోపంగా వుంది. కాని, ఒకరి కోపం వకరు వెళ్లబుచ్చుకోడానికి వ్యవధి లేకపోవడంవల్ల "కుర్రాడికి యెండ తగుల్తుంది, నీడలోకి తీసికెళ్లు.....నే సామాను లెక్క పెట్టుకొంటాలే" అన్నాడు సత్యం.

జయ మాట్లాడేదు. 'ఏమన్నా తగలెట్టుకోండి' అని మనస్సులో అనుకొని 'పద బాబూ, కాళ్లు కాలిపోతున్నయ్' అని స్టేషన్ వరండాలోకి వెళ్తింది, జయా.

'కాళ్లు కాల్తున్నయ్' అనేసరికి సత్యం జయా కాళ్ళవంక చూశాడు. జయా కాళ్లకు చెప్పుల్లేవు. "జయా! నీ చెప్పు లేవీ?" అన్నాడు ప్రశ్నార్థకంగా.

"ఎక్కడో పోయాయ్. కంగారులో బండిలో వదిలేశాను కాబోలు" అని జవాబిచ్చింది, జయా, కోపంగా...వుడుకుబోతుతనంతో.

"ఐతే చెప్పులు పోయా యన్నమాట" అన్నాడు, సత్యం.

"అన్నమా లేమిటి? అదిగో; ఆ పోయే బండిలోనే పోతున్నయ్" అని జవాబిచ్చింది, వెటకారంగా.

సత్యం మళ్లా ప్రశ్నించలేదు. యిక మాట్లాడకుండా సామాను లెక్క పెట్టుకొంటున్నాడు. సరిగ్గా అన్నీ దించుకున్నాడో లేదో, అని.

సత్యం ఎంతసేపు లెక్క పెట్టుకొనా


"లక్స్ టాయ్‌లెట్ సబ్బు
నా ముఖమును మనోహరముగా నుంచును"

అని కన్నాంబ చెప్పుచున్నది




మనోహరమైన సువాసనతోగూడిన ఈ తెల్లటి శుద్ధ సబ్బుతో మీ చర్మమును మనోహరముగా నుంచుకొనండి।

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 338-X30 TL

# ★ ప్రయోజకత్వం ★

లెక్కకు రెండు సామాన్లు తక్కువ వస్తున్నయ్. కనీసం ఒక అర డజనుసార్లు లెక్క పెట్టాడు. అప్పటికీ సామాన్లు యిరవైరెండే వుంటున్నయ్. జయాను అడుగుదాం అనుకొన్నాడు సత్యం. జయా తీరా వచ్చి సరిగ్గా లెక్క చూపిస్తే ఆవిడ ముందు తన సిగ్గు పోతుందన్న భయంచేత, అడక్కుండానే మళ్ళా లెక్క పెడుతున్నాడు.

సత్యానికి యెప్పుడో B. A. లో చదివిన calculus లో కష్టతరమైన Integration Models యిప్పటికీ జ్ఞాపకం వున్నయ్ గాని, జయా వెంబడివున్న సామాన్లు ఏవిటో అతనికి జ్ఞాపకంలేవు. సత్యానికి జ్ఞాపకం వుండల్లా అవి యిరవైనాలుగు సామానులే గాని, అవి ఏవేవో తెలియదు. సామాన్లు మాత్రం చూస్తుంటె అన్నీ వున్నట్లుగానే వున్నయ్; మరి సంఖ్యకు రెండు తక్కువ వస్తున్నయ్యే! అని, సత్యం మళ్ళా, మళ్ళా అతిశ్రద్ధగా లెక్క పెడుతున్నాడు.

దూరాన్నుంచి సత్యాన్ని చూస్తున్న జయా "ఏవిటి? లెక్క సరిపోలేదా?" అని పలకరించింది.

"ఆఁ! లేదు. యిరవైరెండే వున్నట్లున్నయ్" అన్నాడు, కొంచెం నెమ్మదిగా, అక్కడికీ అనుమానంగానే, తనే తప్పులెక్క పెడుతున్నాడేమో, నని.

"ఐతే సరిపోయినట్లే"

"ఎలా? యిరవైనాలుగు వుండాలిగదూ"

"మరచెంబులో నీళ్ళు లేవని పెట్టెలో పెట్టేశాను. Hand Bag బెడ్డింగ్‌లో చుట్టేశాను..సరిపోయాయిలెండి. కంగారు పడకండి"

అసలే ముక్కిడి, అందులో పడిశెం అన్నట్లుగా రుసరుసలాడుకొంటున్న సత్యానికి యీ చివరిమాటలు వినేసరికి వళ్ళు మండింది. చెప్పిందేదో సరిగా చెప్పక 'మరచెంబులో నీళ్ళు లేవని' stress చేయడం—తాను నీళ్ళు తెచ్చి యివ్వలేదనేగా! అదీగాక, కంగారు పడకండి, అని, చివర వూతపదం కలపడం ఎందుకో?

జయా యిలా మాట్లాడుతుంటే సత్యానికి చాలాకోపం వచ్చింది. ఐతే, సత్యం తనకోపాన్ని ప్రదర్శించి 'అలక' అలగడానికీ, అప్పుడు జయా తన కోపతాపాల్ని వుపశమనం చేయడానికీ సమంజసమైన పరిస్థితుల్లో లేవు ప్రస్తుత వ్యవహారాలు. గట్టిగా పలుకరిస్తే 'కయ్'మనేంత విసుగ్గా వుందాయె, జయా. అలాటప్పుడు, యిహ, తన కోపాన్ని యింకెవరిమీదా చూపలేక...తల లో తానే (ప్రాం ఉ [illegible]

కొన్నాడు, అమాయకుడు.

"ఓహో! మరచెంబూ, Hand Bag తో కలిపి యిరవైనాలుగన్నమాట" అన్నాడు, మళ్ళా పలుకరిద్దామని.

"అన్నమాటేవిటి? అంతే" అన్నది జయా! ముక్తసరిగా. ఆ మాటకు జయాను కసురుకుందాం అనుకున్నాడు. 'అంతే' అనిజవాబిస్తే సరిపోదూ! 'అన్నమాటేవిటి? అంతే' అని పెద్ద Logical గా రుసరుసలాడుకొంటూ జవాబివ్వడం దేనికీ?...

'ఎందుకే అంత విసుగుదల' అని అనాలనుకున్నాడు, సత్యం. అనవలసినమాటను రెండుసార్లు మనస్సులో మననం చేసికొనే అలవాటుగనుక, అలా అనుకొని 'ఎం...' అనబోతుంటేనే వెనకనుంచి స్టేషన్ మాష్టరు పిలిచాడు ఏమండీ, యీ సామాను Book చేశారా' అని.

"లేదే!"

"ఐతే దీనికి Penalty, Pay చేయవల్సొంటుంది"

"ఏమన్నారూ?"

"యీ లగేజీకి పెనాల్టీ పే చెయ్యాలండి."

ఎక్కువసామాను తెస్తే Penalty Pay చేయాలన్న విషయం సత్యానికి కొద్దో, గొప్పో తెల్సు, ఐతే, ఏదో చూచీ చూడనట్లు వూరుకొంటారనుకొన్నాడు గాని, పరిస్థితులు యింతవరకు వస్తయ్ అనుకోలేదు, సత్యం.

పెనాల్టీ విషయం అడగ్గానే సత్యం అనుకోకుండానే జయావైపు చూశాడు. ఐతే, జయా ఆయన వైపు చూడ్డంలేదు. పెట్టె పట్టుకొని చిరిగిన జాకెట్టు చిరుగు విషయంలో ఏవో జాగ్రత్తలు పడుతోంది.

సత్యానికి తన వెంబడి యింతసామాను తీసికొనిరావడం యిష్టమే లేదు. ఐతే, అయిష్టం అనికూడా కాదు. ఎప్పటికైనా సారె తీసికెళ్ళక తప్పదాయె. రైలుప్రయాణంలో కష్టంగా వుంటుందని అత్తారు యిచ్చినసారెను, యెంతటి వెంగళాయి ఐనా వదలుకొంటాడా? మరీ పెద్ద పెద్ద పందిరమంచాలు, బీరువాలు...ఐతే గూడ్సులోనే Book చేశేవాడు. ఇవి అంత పెద్దవికూడా గాదు. వంటపాత్రలూ, ట్రంకుపెట్టెలూ...వగైరాలు.

అదీ సత్యం 'పట్టా' పుచ్చుకొని రెండేళ్ళు నిండడం మూలాన యిక ప్రాక్టీసు పెడ్దాం అనుకొంటున్నాడు. అలాంటప్పుడు వేరే సంసారంకూడా పెట్టవలసి వస్తుందిగనుక...సంసారానికి తగట్లు కొద్దో, గొప్పో గిన్నెలూ, కంచాలూ వుండాలి గనక...తీసికెళ్ళడం

రాబోవు ఆటలపోటీకి



అమృత
రక్తశుద్ధి
ద్రావకము.




చాంపియన్‌షిప్ పోటీంలో శ్రమకరమైన ఆటలను ఉద్రేకపూరితమైన శబ్దాలను విస్పరంగా అలసట పొందకుండా నెగ్గటానికి అతడికి సహాయపడుతుంది.

353.A.B.

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

ఒరిస్సా, నైజామ్స్, ఆంధ్రజిల్లాలు, తమిళనాడు, మైసూరు, బొంబాయిలకు. ఏజెంట్లు:
మెసర్స్: సీతారామా జనరల్‌స్టోర్సు (ఏజెన్సీస్)
బరహాంపూర్-సికిందరాబాదు-విజయవాడ-మధుర - బెంగుళూరుసిటీ - బొంబాయి.

నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నికొక్కక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.

కష్టం అని తెలిసినా 'సరే! తీసికెళ్దాన'నక తప్పిందికాదు.

"ఎంత ఛార్జీ కట్టాలండీ" అన్నాడు, సత్యం, అతి వినయంగా.

"ఛార్జీ, సామాను బరువునుబట్టి వుంటుంది. ముందు మీ టిక్కెట్లు యివ్వండి" అన్నాడు, మాష్టరు.

సత్యం రెండు టిక్కెట్లూ యిచ్చాడు. మాష్టరు 'యింకా' అన్నాడు.

"యింకేవిటి ? మే మిద్దర మేగా."

"మరి ఆ కుర్రవాడికి"

"ఏ కుర్రవాడికి" అన్నాడు సత్యం, సీరియస్‌గా.

"ఆవిడ యెత్తుకున్న అబ్బాయికి" అని చూపించాడు జయావైపు, ఆ స్టేషను మాష్టరు.

"ఆ అబ్బాయికి టిక్కెట్టు యెందుకండి? యింతవర కెప్పుడూ తీసికోలేదే."

"యింతవరకు యెప్పుడూ తీసికోకపోవడం మూలానే" అన్నాడు మాష్టరు, ముక్తసరిగా.

"అదిగాదండీ! మొన్ననే మూడో సంవత్సరం వచ్చింది. యింతవరకు యెవ్వరూ ఆ కుర్రాడికి టిక్కెట్టే అడగలేదు."

"మూడు సంవత్సరాలు...అదంతా అనవసరం. మీకంత ఆక్షేపణగావుంటే అఫీషియర్‌గా రిపోర్టుచేయండి. సమంజసం అని తోస్తే వాళ్లే *Refund* చేస్తారు. లోనికి రండి, డబ్బు చెల్లించాలి" అన్నాడు ఆ మాష్టరు, మొహమాటం ఏమాత్రం లేకుండా.

నమిలి మ్రింగేద్దామా అనుకున్నాడు సత్యం, ఆ మాష్టర్ని.

కుర్రాడికి డబుల్‌ఛార్జీగా ఎనిమిది రూపాయిల తొమ్మిది అణాలు, లగేజీకిగాను ఎనిమిదీ పదణాలు అయిందని రెండు రసీదులూ బల్లమీద పెట్టాడు. మొత్తం 17-3-0 అయింది.

బల్లమీద రెండు రసీదులూ సత్యం చూశాడు. అతని కేమీ అర్థం గాలేదు. అర్థం గాకపోవడాన్కి అందులో విచిత్రమైన దేమీలేదు కూడాను. కుర్రవాడికి డబుల్‌ఛార్జీ - ఎక్సెస్ లగేజిఛార్జీ.. రెండూ తెలిసినవేగా! సత్యానికి అర్థంగాని విషయం అది కాదన్నమాట. ఈ 17-3-0 ఎలా చెల్లించుకోవాలీ; అనే విషయం.

సత్యందగ్గర ప్రస్తుతానికి యిరవై రూపాయ లున్నయ్. 'ఖర్చులన్నీ పోను రైలుదిగేటప్పటికి చేతిలో యిరవై రూపాయిలు చాలవా!' అనుకున్నాడేగాని యీలా తలవని తలంపుగా ఖర్చు తగుల్తుందని అతని కేం తెల్సు? ఈ ఖర్చే లేకపోతే యింకా సత్యానికి ఖర్చేముంది గనుక! బస్సు ఛార్జీ, కూలీలు ఓ 10/- పోయినా యింకా ఓ పదిరూపాయలు మిగుల్తయ్ అనుకొన్నాడు. రెండో విషయం రైలు ప్రయాణంలో "ఎక్కువ తక్కువగా" దగ్గర డబ్బుంచుకోవడం సత్యానికి యిష్టం లేదు కూడాను. "కీడెంచి మేలెంచమన్నా ర"న్న పెద్దల మాటగానే, ఖర్చులన్నీ లెక్కచూచుకొని ఓ పదిరూపాయలు ఎక్కువే తెచ్చుకున్నాడాయె - యిప్పుడు సత్యం పదిహేడు రూపాయిల చిల్లరా యిచ్చేస్తే, యిహ స్టేషన్‌నుంచి బస్సు దగ్గరికి వెళ్ళడానికే 'భత్తాలు' మిగలవు. ఏం చేయాలో ఎటూ తోచడంలేదు. పాపం! సత్యం పరిస్థితి ఎలా వచ్చిందో చూడండి.

అప్పటికే వంటిగంట దాటింది. మే నెల అవడం మూలాన గాల్పు విపరీతంగా కొడ్తోంది. ఎండ నిప్పులు చెరుగుతున్నట్టే—కుర్రవాడు ఆకలికి ఏడుస్తున్నాడు. సత్యానికూడా చాలా ఆకలివేస్తోంది. వుదయంనుంచీ సత్యం ఫలహారమే దీసికోలేదు. బహుశా జయాకూడా అలాగేవుండి వుండొచ్చు అనుకున్నాడు.

జయాను తలచుకొనేసరికి సత్యానికి చాలా సిగ్గేసింది. హాల్లో బల్లమీద కూర్చొంది జయా. జయకు యీ సంగతంతా చెబితే ఏమనుకొంటుంది. ఏమనుకొంటుందేవిటి ? ఎవరైనా ఏంచేయగలరు, గనుక.

ఐనా ! ఏవిటో ? సత్యం దొంగతనం చేసిన చిన్నపిల్లాడికి మల్లే భయపడ్డాడు, జయకు యీ సంగతి చెప్పడానికి.

"ఏవిటండీ ! మాష్టరుగారూ ! చివరకు యిలాచేశారు." అన్నాడు సత్యం, తన కోపాన్నంతా ఆరెండు ముక్కల్లోనే తీర్చుకొంటూ.

*I am* సారీ! నన్నేం చేయమంటారు" అన్నాడు, ఆ మాష్టరు.

యిహ చేసేది లేక రెండు పదులూ బల్లమీదపెట్టి రసీదులూ, 2-18-0 తీసికొని బయటపడ్డాడు.

"చివరకు ఏంచేసుకొచ్చారూ ? అర్థగంటనుంచైనా ఆ రాద్ధాంతం తెగలేదా?" అన్నది జయా, విసుగ్గా.

"ఏం చేశాడూ ! డబుల్ ఛార్జీచేశాడు; సామానుకి, కుర్రాడికీ, కూడా"

"ఆఁ!" అన్నది జయా తెల్లబోతూ.

"వెధవపని తరువాత-రిపోర్టు చేద్దాంలే" అన్నాడు సత్యం, తానేదో ముందు వుద్ధరించేటట్లుగా.

"తరువాత రిపోర్టు ఏవిటండీ! అక్కడే దబాయించకపోయారూ! కుర్రాడికి టిక్కెట్టు అవసరంలేదని, నాలుగు 'లా' సెక్షన్లు మాట్లాడితే వాడే నోరు మూసుకునే వాడుగా.


## నపుంసకతైలం

అంగ, నరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/-. వి. పి. రూ 1-0-0.

## గర్భనిరోధిని

అనేక వేలమందిచె వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు. శరీరారోగ్యముకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరముల ప్రఖ్యాతి గలమందు. స్త్రీలు బహిష్టు సమయములో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్‌హాల్, సులకపేటబిల్డింగ్సు. హైదరాబాదు (దక్కన్)

## ఉచితము! గ్యారంటీ!!

పాటియాలా వనమూలికలతో తయారు చేయబడిన ఔషధరాజము.

## కుష్టు, బొల్లి, సుఖరోగములకు

చికిత్స - ఉచితము

నేడే కేటలాగునకు వ్రాయండి!

—వివరములకు—

## అమృత ఫార్మసీ

పురాతన చర్మరోగ చికిత్సాలయము.

హెడ్డాఫీసు

మారుటేరు, P. O.

పశ్చిమ గోదావరి జిలా.

ఒక గంటలో యౌవ్వనము

## కామస్తంభన

ధాతుపుష్టి. సంసారసుఖము విచ్చుటలో సాటిలేనిది. విరాశచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.

S. T. పళానో & సన్సు. పురసవాక్కం & కిల్పాకం. బెజవాడ-శ్రీవివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్డు. రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో మెయిన్‌రోడు. నెల్లూరు-ఆర్యన్ ఫార్మసీ.

# ప్రయోజకత్వం

"ఎంత దబాయించినా వీలు లేకపోయింది"

"అవును; మీరు ఎక్కడికెళ్లినా, వీలూ వుండదు, చాలూ వుండదు - లాభంఅసలే వుండదు....సరే! యింతకీ ఎంత చెల్లించారు?"

జయానోటినుంచి వచ్చే ఒక్కొక్క మాటా అంకుశంపోటులాగా తగుల్తోంది సత్యానికి. "మీరెక్కడికెళ్లినా లాభం వుండదు" అనేమాటలు నిజంగానే కనుపించాయి, సత్యానికి. నిజానికి తనుప్రయాణంలో చేసిన ప్రతిపనీ నష్టమే! టిక్కెట్లదగ్గర్నుంచి, లైసెన్సుకూ లీలవరకు... తానుచేసిన ప్రతిపనీనష్టమే - "ఛీ! ఎందుకొచ్చినబ్రతుకు...పెళ్లాన్ని పుట్టింటి దగ్గర్నుంచి సరిగ్గా, సుఖంగా తీసుకు రాలేకపోయాక" అనుకొన్నాడు సత్యం.

తన అమాయకత్వాన్ని తానే బయటపెట్టుకోలేక కాసేపు తనలోనే తాను కుములుకొని వూరుకున్నాడు, సత్యం.

"ఐతే ఎంత చెల్లించారు?" అనే మాటకు జయాకు జవాబు చెప్పనా, వద్దా అని సత్యం చాలా ఆలోచించాడు. జయాకు యీ విషయం చెప్పకపోతే డబ్బు విషయంలో ముందుగడవ్వలసిన విధం ఎలా? తన దగ్గర వున్నది రెండు రూపాయిల చిల్లరమాత్రమే. మిగిలిన ప్రయాణానికి ఏమూలకు సరిపోతుందని.

ఈ విషయం తలచుకొనేసరికి సత్యానికి మరింత దిగులు కల్గించింది. సత్యం యింటికి చేరాలంటే కనీసం పదిహేను రూపాయలైనా వుండాలి. మరిప్పుడు ఆ పదిహేను రూపాయిలు ఎలా తేగలడు?

జయాదగ్గ రేమైనా డబ్బున్నదేమోనని అడుగుదాం అనుకొన్నాడు, సత్యం. జయాకు తానేమైనా దాచిపెట్టమని డబ్బు యిచ్చాడు గనుకనా, నోరు తెరచుకొని అడగడానికైనా. తీరా అడిగితే నాదగ్గ రేమైనా దాచిపెట్టారా అంటే, సత్యం ప్రాణాని కెలా వుంటయ్, ఆ మాటలు?

సత్యానికి యిపుడు ఎలా యింటికి చేరుకోవాలనేది ఒక పెద్దసమస్య. అయింది. సత్యానికేగాదు - ఎటువంటి వారైనా అలాంటి పరిస్థితుల్లో చాలా బాధపడ్తారు. చివరకు ఏడ్వవలసినంత పనైంది. ఎంత ఏడ్చినావున్న రెండూ, యిరవై రూపాయిలుగా మార్తాయా?

ఏమైనాసరే, జయాకు చెప్పుకోవల్సిందే నని అనుకొన్నాడు, సత్యం - "17-8-0 ఛార్జీ తీసికొన్నాడు" అన్నాడు సత్యం, గుటకలు మ్రింగుతూ; తలవంచుకొని - ముఖం చూపించడానికి సిగ్గందేమో!

"ఐతే మీదగ్గర యింకెంత మిగిలింది?"

"రెండు రూపాయిల చిల్లర" అన్నాడు నీరసంగా.

"మరి, మిగిలిన ఖర్చులెలా?" అన్నది జయా, ఆశ్చర్యంగా, గాభరాగా.

చెమటలుపట్టిన ముఖాన్ని తుడుచుకుంటూ "అదే నేను ఆలోచిస్తున్నాను" అని జవాబిచ్చాడు సత్యం; జయా కళ్ళల్లోకి అమాయకంగా చూస్తూ.

వారిద్దరిమధ్యా కొన్ని నిమిషాలు మౌనంగా గడిచాయి.


"ఎలాగండీ మన ప్రయాణం, మరి." జయా అడిగింది, సానుభూతిగా, సత్యాన్ని ...యీ కష్టాల్లో తనుకూడా పాల్గొంటున్నట్లుగా.

"అదే నేనూ ఆలోచిస్తున్నా. నాకేమీ పాల్పడ్డంలేదు...నీదగ్గ రేమైనా డబ్బుందా" అన్నాడు సత్యం, తలవంచుకుని, జయా ఏం జవాబు చెప్తుందో, అని.

"మీ రిచ్చారా? నాకు దాచిపెట్టమని"

"యివ్వలేదులే, జయా! ఏదో అడిగాను...మరేం చేస్తాం?..."

"నా డబ్బు, నా ముఖమూను? నాదగ్గ రేంవుంటుంది. అందరూ, వచ్చేటప్పుడు అబ్బాయిచేతిలో పెట్టిన డబ్బులు మట్టుకు వున్నయ్."



"ఐతే పిన్నిగారూ! మీ అమ్మాయి కొత్తగా కాపరానికి వెళ్లినట్లుంది. మొగుడు మంచి వాడేనా?"

"ఆ! బుద్ధి మంతుడమ్మా! మా అమ్మాయి వొళ్లు అలవనీయకుండా నీళ్లు తానే తోడి తెచ్చి యింట్లో పోస్తాడు. అమ్మాయి నిద్దర లేచేసరికి క్ఫాఫీ కాచి పెట్టుతాడు. దాని చీరెలు, జాకెట్లు అన్నీ జాబితాలు వ్రాసి చాకలి పాపుకు పట్టుకు పోయి వేసి వస్తాడమ్మా!"

"అయితే - మీ కోడలు పుట్టింటి నుంచీ వచ్చినట్లుంది; మీ అబ్బాయి ఎలా వున్నాడు?"

"వాడి సంగతి అడగకమ్మా పిల్లవాడిపాత్తిగుడ్డలు దగ్గిరనుంచీ అన్నీ వాడే వుతుకుతూ వుంటాడు. అస్తమానం ఆ పెళ్లాంగారి సేవే కాని, వాడికి యింకో విషయం పట్టుతుందా?"

"ఎంతుంది" అన్నాడు సత్యం, ఆశగా జవాబుకోసం యెదురుచూస్తూ.

"యిరవై రెండున్నర, లెక్క తేలింది" శశి చెబ్బు". సత్యానికి కొంత ధైర్యం వచ్చింది. "బ్రతికొనురా బాబూ, ఎలాగైనా గూటికి చేరుకోవచ్చు"అని.

"శశీ! యింటికి వెళ్లాక నీకు రెట్టింపు డబ్బుయిస్తాలేవోయ్" అన్నాడు. సత్యం, శని చూస్తూ.

"యిచ్చాగ్లెండి, ప్రజ్ఞావంతులు" అంటూ, తెచ్చిచ్చింది, ఆ సొమ్మంతా, జయా.

సత్యానికి మళ్లా కోపంవచ్చింది. తాను ప్రజ్ఞావంతుడు కాదనా, అని. ఐతే పరిస్థితులు అనుకూలంగా లేనందున సత్యం మరుజవాబు యివ్వలేదు.

* * *

రెండెడ్లబండి కట్టించుకొని 'బస్సు స్టాప్'దగ్గరకు వెళ్ళేసరికి సాయంత్రం మూడుగంట లయింది. అది బస్సు స్టాపు అనడానికి ఆధారం ఆ బోర్డు స్తంభమూ, ఓ వేపచెట్టూతప్ప యింకేవీ లేవు, అక్కడ.

అరటికెట్టు, లగ్గేజీ గొడవవలన అందుకోవలసిన బస్సుకాస్తా రెండు గంటలకే పోయింది. అంచేత సత్యం వాళ్లు అయిదు గంటలవరకూ కూర్చోవాలి, మళ్లీ బస్సు కోసం

బస్సుకోసం సత్యం, జయా, శశీ. సామాను పేర్చుకొని కూర్చొన్నారు, వేపచెట్టుక్రింద.

* * *

'నాకు కళ్లు తిరుగుతున్నయ్యండీ' అంది, జయా, నీరసంగా. పాపం జయా చాలా అలసిపోయింది. అందులో యెండ మండిపోతోందాయె - వడగాల్పు, తిండీ లేదు, నాలుకలు పిడచగట్టుకుపోతున్నయ్. మరచెంబులో నీళ్లు లేవు. కుర్రవాడు అప్పటికే అలసిపోయి, వడగాల్పు తగిలి, జయావళ్లో నిద్రపోతున్నాడు.

"నాకూ అలాగే వుంది జయా! ఏం చేస్తాం, కొంత ఓపికపట్టు" అన్నాడు సత్యం, చేసేది ఏమీ లేక.

సత్యం తాను చచ్చిపోతే బాగుండు ననుకొన్నాడు. తనంత అసమర్థుడు ప్రపంచంలో యింకెవ్వరూ వుండరని కూడా అనుకొన్నాడు.

ఖాళీగా చెట్టుక్రింద కూర్చున్న సత్యానికి తాను ప్రయాణంలో అనుభవించిన ప్రతిఘట్టం, తనను వెక్కిరించినట్లుగా జ్ఞాపకం రావడం మొదలు పెట్టాయి. జయాకు తాను చాల ప్రజ్ఞావంతుడననీ, గొప్పవాడనీన చెప్పుకొన్నాడు. జయాకూడా అలాగే అనుకొంది - తనభర్త వెంబడి చక్కగా, హాయిగా ప్రయాణంచేయగలననీ; చదువుకొన్నవాడు, అనుభవశాలి అయిన తన భర్త ఎంతో సుఖంగా తనకే మీ కష్టం లేకుండా తీసికొస్తాడనీ అనుకొంది, జయా. సత్యంకూడా తన ప్రయాణం విషయంలో జయా ఎంతో మెచ్చుకొనేటట్లు చేయాలనుకున్నాడు. ఐతే ప్రతివిషయం ఎగురువేసికూర్చొంది. ప్రతివిషయం తన అసమర్థతను ఋజువుచేసింది. ప్రతి సన్నివేశం సత్యం నిత్యజీవితంలో ఏ పనికీ పనికిరాడని నిరూపించినట్లుగా చేశాయి. చివరకు తన కుర్రాడికి "చేతులో పెట్టిన" డబ్బులకు కూడా జయాదగ్గర ప్రాధేయపడ్డాడు.

ఇవన్నీ తలచుకొన్న సత్యానికి కళ్ళనిండా నీళ్ళు నిండాయి. ఈ ప్రపంచంలో తనంతటి అప్రయోజకుడింకెవ్వడూ వుండడనుకొన్నాడు; సత్యం. జయాకూడా తనను అలాంటివాడే అని, అనుకొని తీరుతుందని అనుకొన్నాడు కూడా.

* * *

కోడ్నున పోతున్న రెండెడ్ల బండివాళ్లు వేపచెట్టుక్రింద బస్సుకోసం ఎదురు చూస్తున్న సత్యం, వాళ్ళనుచూచి "ఐదో మైలురాయిదగ్గర మీ బస్సు యింజను పాడైపోయింది. అక్కడ కూచొని బాగు చేసికొంటున్నారు.-రాత్రివరకూ రాదట" అని చెప్పిపోయారు, చల్లగా... వెళ్ళేవాళ్లు వెళ్తూ.

జయా నీరసంగా సత్యంవంక చూచింది. సత్యం కళ్ళనిండా నీళ్లునిండి చెంపల మీదకు జారుతున్నయ్.

"ఛా! అదేవిటండీ, అలా దిగాలు పడతాం!" అంది, జయా. ★



పోగొట్టుకొనవద్దు!
ప్రతిది 3సం॥లు గ్యారంటి
మేలైన అసలు స్విస్ 9¾ చిన్నసైజు తగ్గింపుధరలలో కొనండి.
501 క్రోమ్ 15 జ్యూ. రు 32/-
502 వాటర్ & షాక్ ప్రూఫ్, అంటీ మాగ్నిటిక్ క్రోమ్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్యాక్ 15 జ్యూ. రు 45/-
పోస్టేజి రు 1/- అధనం
రెండు గడియారాలకు ఉచితం.
ఉచిత కేటలాగుకు వ్రాయండి
LEVER WATCH Co.
Post Box No. 2668 Calcutta-1.

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.